# First India-Chile Joint Commission Meeting

October 16, 2020

# భారత్-చిలీ తొలి జాయింట్ కమిషన్ సమావేశం

అక్టోబర్ 16, 2020

1. భారత్-చిలీ మొట్టమొదటి జాయింట్ కమిషన్ సమావేశం 16 అక్టోబర్ 2020న వర్చువల్‌గా జరిగింది. దీనికి భారత్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి (ఈఏఎం) డా. ఎస్ జైశంకర్ మరియు రిపబ్లిక్ ఆఫ్ చిలీ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ ఆండ్రెస్ అలామండ్ జవాలా సహ-అధ్యక్షత వహించారు.
2. ఇరు దేశాల మధ్య విదేశాంగ మంత్రుల స్థాయిలో ఇదే తొలి సంస్థాగత చర్చలు కావడం వల్ల, భారత్-చిలీ సంబంధాల్లో ఈ జాయింట్ కమిషన్ చాలా కీలకమైన పరిణామమని ఇరు పక్షాలు నొక్కిచెప్పాయి.
3. తమ విదేశాంగ విధానంలో భారత్‌కు ప్రాధాన్య దేశ హోదా ఇచ్చేందుకు చిలీ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ స్వాగతించింది. ముంబైలో చిలీ తన కాన్సులేట్ జనరల్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయనుంది.
4. ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే, భారత్-చిలీ సంబంధాల్లో ఇటీవలి పరిణామాలను ఇరు పక్షాలు సమీక్షించాయి. ఉభయ దేశాల మధ్య విస్తృత స్థాయి సంప్రదింపులకు సంబంధించి భవిష్యత్తు ప్రస్థానంపై ఇరు పక్షాలు చర్చించాయి. వాణిజ్యం మరియు వ్యాపార కార్యకలాపాలు, వ్యవసాయం, ఆరోగ్యం మరియు సామాజిక భద్రత, రక్షణ, అంతరిక్షం, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంధనం, మైనింగ్, సంస్కృతి మరియు విద్య, విపత్తు నిర్వహణ మరియు అంటార్కిటికాలో సహకారం తదితర రంగాల్లో ఇరు దేశాల మధ్య సంబంధాలను కొత్త పుంతలు తొక్కించేందుకు వారు అంగీకరించారు.
5. పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై, మరీ ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో ఇరు పక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి. భారత్ ఆర్థిక పునరుజ్జీవానికి ఆధారంగా, స్వావలంబన ద్వారా సానుకూలతను పెంపొందించడం మరియు మానవ-కేంద్రక ప్రపంచీకరణ కోసం ప్రధాన మంత్రి ఆవిష్కరించిన ఆత్మనిర్భర్ భారత్ విజన్‌ను ఈఏఎం ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారత్‌లో సరికొత్త ఆర్థిక సామర్థ్యాలు మరియు వృద్ధి చెందుతున్న మార్కెట్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన చిలీకి పిలుపునిచ్చారు.

6. అనేక ప్రపంచ మరియు ప్రాంతీయ అంశాలపై తమ అభిప్రాయాల కలయిక ఆధారంగా, బహుళపక్ష వేదికలపై సన్నిహితంగా సమన్వయంతో ముందుకెళ్లాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 16, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.